ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 355 ఆదివారం 22-12-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## వాయుగుండంగా తీవ్ర అల్పపీడనం..!

### ఏపీలోని పలు జిల్లాలకు భారీ వర్ష సూచన

**అమరావతి,డిసెంబర్ 21:** పశ్చిమ మధ్య ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం.. వాయుగుండంగా మారింది. అంతేకాకుండా దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి సగటు 5.8 కి.మీ వరకు విస్తరించి ఉందని ఐఎండీ పేర్కొంది. ఈ వాయుగుండం ఉత్తర-ఈశాన్య దిశగా కదులుతూ తదుపరి 24 గంటల వరకు తీవ్రతను కొనసాగిస్తుందని అంచనా వేసింది. వాయుగుండం ప్రభావంతో.. మరో రెండు రోజుల పాటు కోస్తా జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. కాకినాడ, అల్లూరి, మన్యం, అనకాపల్లి, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు చెబుతున్నారు. గంటకు 50 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని హెచ్చరిస్తున్నారు. దీంతో అన్ని పోర్టుల్లో 3వ నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.. ఇక కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య,చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది. భారీ వర్ష సూచనల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. రైతులు వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మరోవైపు తెలంగాణకు వాతావరణశాఖ వర్ష సూచన ఇచ్చింది. ఈ మూడు రోజులపాటు పొడి వాతవరణం ఉంటుందని తెలిపింది. అయితే డిసెంబర్ 24వ తేదీ నుంచి రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఎలాంటి హెచ్చరికలు లేవని స్పష్టం చేసింది. డిసెంబర్ 24వ తేదీ నుంచి తెలంగాణలో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు పలుచోట్ల పడుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఎలాంటి హెచ్చరికలు లేవని తెలిపింది. డిసెంబర్ 26వ తేదీ వరకు తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎలాంటి హెచ్చరికలు లేవని స్పష్టం చేసింది.

# మళ్లీ జీఎస్టీ బాదుడు..

- యూజ్డ్ కార్లపై జీఎస్టీ పెంపు!
- పాత కార్ల అమ్మకాలపై 18శాతం జీఎస్టీ బాదుడు
- పాప్‌కార్న్‌పై కొత్త పన్ను రేట్లు..!
- 1,500 వరకు ఉన్న దుస్తులపై 5% జీఎస్టీ
- బడ్జెట్‌పై కేంద్రం కసరత్తు..
- 2025-26 సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పన
- రాజస్థాన్‌లో నిర్మలా సీతారామన్ అధ్యక్షతన సమావేశం




**న్యూఢిల్లీ,డిసెంబర్ 21:** రాజస్థాన్ లోని జైసల్మేర్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో బీమా ఉత్పత్తులకు జీఎస్టీ కి సంబంధించిన నిర్ణయంపై చర్చను వాయిదా వేశారు. అనంతరం పన్నుల ఫ్రేమ్ వర్క్ కు పలు అప్ డేట్స్ ను ప్రవేశపెట్టారు. 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో వివిధ రంగాలలో పన్ను రేట్లను సర్దుబాటు చేశారు. యూజ్డ్ కార్లు, ఎలక్ట్రిక్ వాహనాలపై చిన్న పెట్రోల్/డీజిల్ వాహనాలు, ఎలక్ట్రిక్ వాహనాలతో సహా పాత, ఉపయోగించిన కార్ల అమ్మకాలపై జీఎస్టీని 12 శాతం నుంచి 18 శాతానికి పెంచడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది ఉప్పు, మసాలాలతో కూడిన పాప్ కార్న్ (అన్ ప్యాకేజ్డ్ అయితే) 5% జీఎస్టీని, ప్రీ-ప్యాకేజ్డ్ పాప్ కార్న్ పై 12% జీఎస్టీ, క్యారమెల్-కోటెడ్ పాప్ కార్న్ పై 18% పన్ను విధించాలని నిర్ణయించారు. ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ తుది వినియోగంతో సంబంధం లేకుండా జీఎస్టీ రేటును మునుపటి 18% నుండి 5% కు తగ్గించారు. ఆటోక్లేవ్డ్ ఏరేటెడ్ కాంక్రీట్ (ఎసిసి) బ్లాక్స్లు: 50% కంటే ఎక్కువ ఫ్లై యాష్ ఉన్న ఏసీసీ బ్లాకులపై ఇప్పుడు జీఎస్టీ ని 18% నుండి 12 శాతానికి తగ్గించారు. వివిధ వస్తువులపై పన్ను రేట్లను హేతుబద్ధీకరించాలని %+ూవీ% సిఫార్సు చేసింది. హానికరమైన పానీయాలు, పొగాకు ఉత్పత్తులపై పన్ను రేటును 28% నుంచి 35%కి పెంచాలని ప్రతిపాదించింది. అదేవిధంగా దుస్తులపై ప్రతిపాదిత కొత్త రేట్లు ఈ కింది విధంగా ఉండనున్నాయి. రూ. 1,500 వరకు ఉన్న దుస్తులపై 5% జీఎస్టీ, రూ.1,500 నుండి రూ.10,000 వరకు వస్త్రాలపై 18% జీఎస్టీ, రూ.10,000 కంటే ఎక్కువ విలువైన బట్టలపై 28% జీఎస్టీ, రూ.1,500 పైబడిన షూస్, రూ.25,000 పైబడిన వాచీలపై పన్ను రేటును 18% నుంచి 28%కి పెంచాలని సిఫార్సు చేసింది. నిత్యావసర వస్తువులపై పన్ను భారాన్ని తగ్గించాలని కూడా జిఓఎం సిఫార్సు చేసింది. ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ (20 లీటర్లు లేదా అంతకంటే ఎక్కువ)పై జీఎస్టీని 18% నుంచి 5%కి తగ్గించాలని ప్రతిపాదించారు. అదనంగా, రూ. 10,000 కంటే తక్కువ ఉన్న సైకిళు.., క్యాన్సర్ ఔషధాలపై జీఎస్టీ రేట్లను 12% నుండి 5%కి తగ్గించాలని సిఫార్సు చేసింది. విటమిన్లు, మినరల్స్ యాడ్ చేసిన బలవర్ధకమైన బియ్యం పై పన్ను రేటును 5 శాతానికి తగ్గించారు. తుది వినియోగంతో సంబంధం లేకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. స్విగ్గీ , జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లపై పన్ను భారం తగ్గించారు, దీనివల్ల ప్రజలకు మరింత తక్కువ ధరలో ఆహార పదార్థాలు అందుబాటులోకి వస్తాయి. ఈ ప్లాట్‌ఫామ్‌లపై ప్రస్తుతం విధిస్తున్న 18 శాతం జీఎస్టీని (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో కూడిన) 5 శాతానికి (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ లేకుండా) తగ్గించేందుకు ఫిట్‌మెంట్ కమిటీ ప్రతిపాదించింది. దీనిపై ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది. 55: రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అధ్యక్షతన, 55వ వస్తు సేవల పన్ను మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బ్లాక్‌లు, బలవర్ధకమైన బియ్యం (ఫోర్టిఫైడ్ రైస్), ఫ్లేవర్డ్ పాప్‌కార్న్ వంటివాటిపై మొదట నిర్ణయాలు వెలువడ్డాయి. 50% కంటే ఎక్కువ ఫ్లై యాష్ కంటెంట్ ఉన్న ఆటోక్లేవ్డ్ ఎరేటెడ్ కాంక్రీట్ బ్లాక్‌లపై జీఎస్‌టీని 18 శాతం నుంచి 12 శాతానికి తగ్గించారు. ఎలక్ట్రిక్ వెహికల్స్ సహా పాత ఉపయోగించిన కార్ల విక్రయాలపై జీఎస్‌టీ రేటును 12 శాతం నుంచి 18 శాతానికి పెంచడానికి కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. విటమిన్లు, మినరల్స్ యాడ్ చేసిన బలవర్ధకమైన బియ్యం పై పన్ను రేటును 5 శాతానికి తగ్గించారు. తుది వినియోగంతో సంబంధం లేకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. రెడీ-టు-ఈట్ పాప్‌కార్న్‌పై పన్నును కూడా కౌన్సిల్ సవరించింది. నాన్‌కీన్‌ల తరహాలో ఉప్పు, మసాలాలు కలిపిన పాప్‌కార్న్‌ను ప్యాకింగ్ లేబుల్ లేకుండా సరఫరా చేస్తే 5 శాతం %+ూ% చెల్లించాలి. అదే ఫుడ్‌ను ప్యాక్ చేసి లేబుల్‌తో సరఫరా చేస్తే 12 శాతం కట్టాలి. పంచదారతో కలిపిన పాప్‌కార్న్, కారామెల్ పాప్‌కార్న్‌లో ఉపయోగించే చక్కెర వల్ల ఈ రకాలను మిఠాయి కిందకు తీసుకువచ్చారు.

### నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే
# ప్రయత్నం
### తనపై ఆరోపణలన్నీ సత్యదూరం
#### మీడియా సమావేశంలో అల్లు అర్జున్ వివరణ

హైదరాబాద్,డిసెంబర్21(ఆర్ఎన్ఎ): థియేటర్ తనకు గుడిలాంటిదని, అక్కడ ప్రమాదం జరగడం నిజంగా బాధగా ఉందని సినీ నటుడు అల్లు అర్జున్ అన్నారు. పోలీసులు, అధికారులు అందరూ కష్టపడి పనిచేసినా, సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. అయితే ఈఘటనతో కుంగిపోయి, బాధిత కుటుంబానికి అండగా నిలిచినా.. తన వ్యక్తిత్వంపై దాడి జరిగిందని, అసత్య ప్రచారాలు సాగుతున్నాయని బాధను వ్యక్తం చేశారు. సిఎం అసెంబ్లీలో ప్రకటన చేసిన అనంతరం అల్లు అర్జున్ వివరణ ఇచ్చుకునే ప్రయత్నం చేశారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు. అయితే తనపై చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవని తెలిపారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై శనివారం సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా మాట్లాడారు. అల్లు అర్జున్‌ను థియేటర్‌కు రావొద్దని పోలీసులు చెప్పినా వినకుండా వచ్చారని అన్నారు. బాధిత కుటుంబాన్ని కనీసం ఏ ఒక్క సినీ ప్రముఖుడూ పరామర్శించలేదని మండిపడ్డారు. సీఎం వ్యాఖ్యల నేపథ్యంలో అల్లు అర్జున్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. తన వ్యవహారశైలిపై వచ్చిన వార్తలను అల్లు అర్జున్ ఖండించారు. తన క్యారెక్టర్‌ను తక్కువ చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు.'నాపై చేసినవన్నీ తప్పుడు ఆరోపణలే. నేను ఎలాంటి ర్యాలీ చేయలేదు. థియేటర్‌కు కొద్ది దూరంలో నా కారు ఆగిపోయింది. కారు ముందుకు కదల్లేదు. చేయి చూపిస్తూ ముందుకు కదలండని పోలీసులు అంటేనే నేను బయటకు వచ్చి, చేతులు ఊపాను. థియేటర్ లోపలికి వచ్చిన తర్వాత ఏ పోలీస్ లోపలికి వచ్చిన జరిగిన సంఘటన గురించి చెప్పలేదు. థియేటర్ యాజమాన్యం వచ్చి, జనాలు ఎక్కువగా ఉన్నారని చెబితే, బయటకు వచ్చేశాను. తొక్కిసలాటలో మహిళ చనిపోయిన విషయం మరుసటి రోజు వరకూ తెలియదన్నారు. మహిళ చనిపోయిన ఘటన తెలిసి కూడా ఎలా వెళ్లిపోతాను? నాకూ పిల్లలు ఉన్నారు కదా. మరుసటి రోజు విషయం తెలిసిన తర్వాత బన్నీ వాసుకు ఫోన్‌చేసి, ఆస్పత్రికి వెళ్లమనిచెప్పాను.నేను కూడా బయలుదే రదామని సిద్ధమయ్యా. కానీ, నాపై కేసు నమోదు చేశారని బన్నీ వాసు చెప్పాడు. నా లీగల్ టీమ్ కూడా వద్దని వారించింది. అందుకే నేను ఆస్పత్రికి వెళ్లలేదని అన్నారు. గతంలో పలువురి హీరోల అభిమానులు చనిపోతే పరామర్శించడానికి వెళ్లాను. నా సొంత అభిమానులు చనిపోతే, వెళ్లి కలవనా? జరిగిన ఘటన విషయం తెలిసి షాక్‌లో ఉన్నా.

# మానవత్వం లేదా..?

- హీరో ఇంటికి క్యూ కట్టిన సినీ ప్రముఖులు.. - బాధిత కుటుంబాన్ని పరామర్శించలేదే! : సీఎం రేవంత్
- ప్రాణాలు పోతే మాత్రం ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు - సినీ పరిశ్రమకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరిక

**హైదరాబాద్, డిసెంబరు 21:** "ఒక్కపూట జైలుకు వెళ్లి వచ్చిన హీరో ఇంటికి సినీ ప్రముఖులంతా క్యూ కట్టారు. ఆయనకు ప్రమాదం జరిగిందా? ఏమైనా జబ్బు పడ్డారా? హీరోను పరామర్శించేందుకు క్యూ కట్టిన సినీ ప్రముఖుల్లో ఒక్కరైనా బాధిత కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదు!? సినిమా చూడటానికి వెళ్లిన కుటుంబంలో మహిళ చనిపోతే 11వ రోజు వరకు హీరో, నిర్మాత ఎవరూ వారిని పరామర్శించలేదు. కనీసం ఆస్పత్రిలో ఉన్న ఆ పిల్లాడి దగ్గరకు పోలేదు. ఇది ఏ రకమైన మానవత్వం!?" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలదీశారు. కనీసం వారిని పరామర్శించాలన్న మానవత్వం కూడా సినిమా పరిశ్రమకు లేదా!? అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలు పోయే సంఘటనలు జరుగుతాయంటే సినీ పరిశ్రమకు ప్రత్యేక రాయితీలు కల్పించబోమని హెచ్చరించారు. ప్రజలను ఇబ్బంది పెట్టే వారిని తమ సర్కారు వదిలిపెట్టబోదని తేల్చి చెప్పారు. సం?ధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అసలు ఏం జరిగిందో ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని ఎంఐఎం నేత అక్బరుద్దీన్ కోరారు. దాంతో, సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. ఈ ఘటనపై విపక్షాలు, సినీ ఇండస్ట్రీ వ్యవహరించిన తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఈనెల 4న పుష్ప-2 సినిమా విడుదలవుతుందని, ఆ రోజు చిత్ర యూనిట్ సభ్యులు, హీరో, హీరోయిన్ వస్తున్నారని, బందోబస్తు కావాలంటూ ఈనెల 2న సంధ్య థియేటర్ యాజమాన్యం చిక్కడపల్లి పోలీసు స్టేషన్లో దరఖాస్తు పెట్టుకుంది. దాంతో, ఆ థియేటర్ పరిసరాల్లో పది వరకు సినిమా హాళ్లు, రెస్టారెంట్లు ఉన్నాయని, ఎంట్రీ, ఎగ్జిట్ ఒక్కటేనని, సెలబ్రిటీలు వస్తే జనాన్ని అదుపు చేయడం కష్టమని, బందోబస్తు ఇవ్వడం కుదరదని మూడో తేదీనే చిక్కడపల్లి పోలీసులు రాతపూర్వకంగా జవాబిచ్చారు. దరఖాస్తును తిరస్కరిస్తున్నట్లు అందులో చెప్పారు. పోలీసులు అనుమతి ఇవ్వకపోయినా పుష్ప సినిమా హీరో థియేటర్‌కు వెళ్లారు.కేవలం సినిమా చూసి వెళ్లిపోతే అభ్యంతరం ఉండేది కాదు. కానీ, ఆర్టీసీ క్రాస్ రోడ్ నుంచే కారు రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేసుకుంటూ వెళ్లారు. దీంతో, పక్కన ఉన్న అన్ని థియేటర్ల నుంచి అభిమానులు ఒక్కసారిగా థియేటర్ వైపు వచ్చారు. హీరో కారు థియేటర్ లోపలికి పంపేందుకు గేట్లు తెరిచారు. దాంతో ఆయన్ను చూసేందుకు అభిమానులంతా ఒక్కసారిగా లోపలికి తోసుకుంటూ వచ్చారు. వారిని నిలువరించేందుకు హీరో ప్రైవేటు సెక్యూరిటీ, బాడీ గార్డ్స్ గట్టిగా వెనక్కు నెట్టారు. అది తొక్కిసలాటకు దారి తీసింది. ఈ క్రమంలో జరిగిన తొక్కిసలాటలో రేవతి చనిపోయారు. ఆమె కుమారుడికి ఆక్సిజన్ అందక బ్రెయిన్ డ్యామేజ్ అయింది. కోమాలోకి వెళ్లాడు. అంత తొక్కిసలాటలో కూడా ఆ తల్లి కొడుకు చేయి విడిచిపెట్టలేదు. కొడుకు చేయి పట్టుకుని ఆ తల్లి చనిపోయింది. హీరో థియేటర్ లోపల ఉండడంతో అక్కడ కూడా తొక్కిసలాట జరిగింది. ఈ విషయాన్ని సంధ్య థియేటర్ యాజమాన్యానికి చెప్పి, హీరోను అక్కడి నుంచి వెళ్లిపోవాలని పోలీసులు చెప్పారు. అయినా, వారు వినలేదు.సరికదా బాడీ గార్డులు పోలీసులను నిలువరించారు. పరిస్థితి చేజారే ప్రమాదం ఉందని గుర్తించి ఏసీపీ రంగంలోకి దిగారు. శాంతి భద్రతలు చేయి దాటే ప్రమాదం ఉందని, ఇప్పటికే ఒకరు చనిపోయారని, మరొకరు ఆస్పత్రి పాలయ్యారని హీరోకు ఏసీపీ వివరించారు. తక్షణమే థియేటర్ నుంచి వెళ్లిపోవాలని సూచించారు. అయినా.. సినిమా మొత్తం అయిపోయిన తర్వాతే వెళ్తానని అంటూ బయటకు వెళ్లడానికి హీరో ఒప్పుకోలేదని సిటీ కమిషనర్ చెప్పారు. దీంతో డీసీపీ వెళ్లి ఇక్కడి నుంచి కదలకపోతే అరెస్టు చేస్తామని హెచ్చరించి హీరోను కారు ఎక్కించారు. థియేటర్ నుంచి వెళ్లేటప్పుడు కూడా కార్ రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేస్తూ వెళ్లారు" అని వివరించారు. ఈ నేపథ్యంలోనే హీరోపై, యాజమాన్యంపై పోలీసులు కేసు పెట్టారని, తర్వాత హీరో ఇంటికి వెళ్లినప్పుడు కూడా దురుసుగా ప్రవర్తించాడని, బాధ్యతారహితంగా సమాధానాలు ఇచ్చాడని, అందుకే పోలీసులు వారి విధి నిర్వహించారని వివరించారు.ఒకరి మృతికి కారణమైన వారిని పోలీసు స్టేషన్‌కు తీసుకెళితే.. కొన్ని రాజకీయ పార్టీలు పైశాచికత్వం ప్రదర్శించాయని మాజీ మంత్రి కేటీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "రేవతి భర్త చిరుద్యోగి. నెలకు రూ.30 వేలే జీతం. అయినా.. తన కొడుకు ఆ హీరో అభిమాని అని తనయుడి కోసం ఒక్కో టికెట్ రూ.3 వేల చొప్పున రూ.12 వేలు పెట్టి కొన్నారు. హీరోపై అభిమానంతో అంత డబ్బు వెచ్చించారు. థియేటర్‌లో ఒక తల్లి చనిపోతే ఆ కుటుంబాన్ని, ఆ పిల్లవాడిని హీరో పరామర్శించలేదు. అలాంటి మానవత్వం లేని వాళ్లను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్తే పదేళ్లు మంత్రులుగా పని చేసిన వాళ్లు కూడా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. తప్పు పట్టి ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూశారు. సోషల్ మీడియాలోనూ, యూట్యూబ్ చానెల్స్‌లోనూ ఎంతో నీచమైన భాష వాడారు" అని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమాలు చేశామని చెప్పుకొనే వాళ్లు, పదేళ్లు మంత్రిగా పనిజేసిన వ్యక్తులు సోషల్ మీడియాలో అడ్డగోలుగా పోస్టులు పెట్టారని పరోక్షంగా కేటీఆర్‌ను ఉద్దేశించి ధ్వజమెత్తారు. ఉద్యమ సమయంలో సినిమా షూటింగులు ఆపి.. వీళ్లంతా దాడులు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఈరోజు ఆ హీరో వాళ్లకు భగవత్‌స్వరూపుడు అయ్యాడని ఎద్దేవా చేశారు.హీరోను ఒక్కరోజు అరెస్టు చేయగానే హైకోర్టులో స్పెషల్ పిటిషన్, లంచ్ మోషన్ వేశారని, బెయిల్‌పై వచ్చేలా చేశారని వ్యాఖ్యానించారు. సినిమా పరిశ్రమను ప్రోత్సహించాలని భావించి తమ ప్రభుత్వం



ప్రత్యేక షోలకు అనుమతి ఇచ్చిందని, ప్రాణాలు బలి తీసుకున్నా వాళ్లను ఏమీ అనొద్దు అంటే ఇదేం న్యాయమని సీఎం ప్రశ్నించారు. ఫిల్మ్ స్టార్స్, సూపర్ స్టార్స్, పొలిటికల్ స్టార్స్ హత్యలు చేసినా వాళ్లను విచారించవద్దని మీరు చట్టం చేస్తే తాము అమలు చేస్తామని ఎద్దేవా చేశారు. సంధ్య థియేటర్ ఘటనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమైన వారిపై బరాబర్ కేసులు పెట్టి విచారించాల్సిందేనని స్పష్టం చేశారు. తన తమ్ముడికే కేసుల నుంచి మినహాయింపు ఉండబోదన్నారు. "సినీ ప్రముఖులకు ఒక విషయం స్పష్టంగా చెబుతున్నా. అమానవీయ ఘటనలను ఈ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదు. సినిమాలు తీసుకోండి. వ్యాపారం చేసుకోండి. డబ్బులు సంపాదించుకోండి. ప్రభుత్వం నుంచి రాయితీలు, ప్రోత్సాహకాలు తీసుకోండి. షూటింగులకు సంబంధించి ప్రత్యేక అనుమతులు కూడా తీసుకోండి. ప్రజల ప్రాణాలు పోతుంటే మాత్రం మా ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. నేను కుర్చీలో ఉన్నంత వరకూ ఇలాంటి ఘటనలను ఉపేక్షించను. ప్రాణాలు పోయే ఘటనలు జరిగితే ప్రత్యేక మినహాయింపులు ఉండవు. తెలంగాణ ప్రజల ప్రాణాలు కాపాడడమే నా బాధ్యత. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎవరినీ ఈ ప్రభుత్వం వదిలి పెట్టదు" అని సీఎం రేవంత్ తేల్చి చెప్పారు.

## కువైట్ ఓ మినీ ఇండియా

### ప్రవాస భారతీయుల సమావేశంలో ప్రధాని మోడీ



**కువైట్,డిసెంబర్21:** పశ్చిమాసియా దేశమైన కువైట్ లో ఇంత మంది భారతీయులను చూడటం చాలా ఆనందంగా ఉందని, ఇదో 'మినీ ఇండియా' లా కనిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. రెండు రోజుల కువైట్ పర్యటనకు వెళ్లిన ప్రధాని.. అక్కడి ప్రవాస భారతీయులతో నిర్వహించిన 'హలా మోదీ' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ అందరికీ భారత్ నుంచి ఇక్కడికి రావడానికి 4 గంటల సమయం పడితే.. ఓ భారత ప్రధాని ఇక్కడికి రావడానికి 4 దశాబ్దాల సమయం పట్టిందన్నారు. ప్రతి ఏటా వందలాది మంది భారతీయులు ఇక్కడికి వస్తున్నారని, అలా కువైట్ సమాజానికి భారతీయతను పరిచయం చేశారని మోదీ అన్నారు. భారతదేశ ప్రతిభ, సాంకేతికత, సంప్రదాయాలను మేళవించి కువైట్ నేలను భారతీయ నైపుణ్య రంగులతో నింపారని ప్రశంసించారు. ఈ దేశ వైద్యరంగానికి భారతీయ వైద్యులు, పారామెడికోలే ప్రధాన బలమన్నారు. 'కువైట్ భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో భారతీయ ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా మారింది. ఈ దేశ నేతలతో ఎప్పుడు మాట్లాడినా భారతీయుల గురించి ప్రశంసిస్తూనే ఉంటారు. రెమిటెన్స్‌లను (విదేశీ కరెన్సీ) స్వీకరించడంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. మీరంతా కష్టపడి పని చేయడం వల్లే ఈ ఘనత సాధ్యమైంది. భారత్, కువైట్ దేశాలు అరేబియా సముద్రానికి ఇరువైపులా ఉన్నాయి. ఈ రెండు దేశాలను కేవలం దౌత్యసంబంధాలే కలపడం లేదు. హృదయ సంబంధాలు కూడా దగ్గర చేస్తున్నాయి. ఇప్పుడే కాదు.. గతంలోనూ రెండు దేశాల మధ్య సంబంధాలు బాగుండేవి. కువైట్‌కు అవసరమైన మానవ వనరులు, నైపుణ్యత, సాంకేతికతను అందించడం లో భారత్ ముందంజలో ఉంది. రాబోయే కాలంలో ఈ రెండు దేశాలు కేవలం వాణిజ్యపరంగానే కాకుండా పరస్పర శ్రేయస్సు కోరుకునే భాగస్వాములు కూడా అవుతాయి. భారతదేశంలోని స్టార్టప్‌లు, సాంకేతిక కువైట్ అవసరాలకు అత్యాధునిక పరిష్కారాలను చూపించగలవు' అని మోదీ అన్నారు. కొవిడ్ -19 మహమ్మారి సమయంలో భారత్‌కు లిక్విడ్ ఆక్సిజన్‌ను సరఫరా చేసిన కువైట్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా మోదీ కృతజ్ఞతలు తెలిపారు.

## పరస్పర విశ్వాసంపైనే భార్యాభర్తల బంధం

### సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు


**న్యూఢిల్లీ,డిసెంబర్21:** వివాహ బంధంపై సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. భార్యాభర్తల బంధం అనేది పరస్పర విశ్వాసంపై ఆధారపడి ఉంటుందని పేర్కొంది. తనకు విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ జంట దాదాపు 20 ఏళ్లుగా దూరంగా ఉంటోంది. గతంలో వీరిద్దరికి విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ తీర్పు వెలువరించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించింది. తాజాగా ఈ కేసును పరిశీలించిన అత్యున్నత న్యాయస్థానం.. హైకోర్టు ఆదేశాలను సమర్థించింది. 'వివాహ బంధం అనేది పరస్పర విశ్వాసం, సహచర్యం, భాగస్వామ్య అనుభవాల పునాదులపై నిర్మితమై ఉంటుంది. ఈ కేసులో దంపతులు ఇవేమీ లేకుండా చాలా కాలంగా వేర్వేరుగా ఉంటున్నారు. ఇద్దరి మధ్య విరోధాలు కనిపిస్తున్న నేపథ్యంలో బంధాన్ని పునరుద్ధరించే అవకాశం లేదనేది స్పష్టమవుతోంది' అని పేర్కొంది.

### దేవాదుల భూ నిర్వాసితులకు నష్టపరిహారంగా రూ.11 కోట్ల 40 లక్షల

# అందజేసిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**తొలి సమయం తొర్రూరు డిసెంబర్21**

పెద్ద వంగర మండలం పోచంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దేవాదుల ప్రాజెక్టు వంటి అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రానికి ప్రగతి దిశగా ముందడుగు వేయిస్తాయి. అయితే, ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రభావితమైన ప్రజల హక్కులు, జీవితోపాధి నష్టపోకుండా చూసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు. భూమి కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం అందించటం ద్వారా కొత్త జీవనశైలిని ఏర్పరచుకునే అవకాశం కల్పించడం. అవకాశాలు, మరియు సమగ్ర పునరావాస పథకాలు అందించడం జరుగుతుంది అని అన్నారు..ఈ ప్యాకేజ్ (6) ద్వారా పారదర్శక విధానం ద్వారా నిధుల పంపిణీ జరుగుతుందని, ప్రతి నాయమైన వ్యక్తికి ఇది ఉపయోగకరమవుతుందని చెప్పారు. భూ నిర్వాసితుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కీలక కార్యక్రమం న్యాయబద్ధతతో కూడిన అభివృద్ధి పునాది వేస్తుందని వారు స్పష్టం చేశారు.. భూ నిర్వాసితుల కష్టాలను పరిష్కరించడంలో కీలక భూమిక పోషిస్తుందని, నిధుల పంపిణీ సమయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు స్ఫూర్తి కలిగించే కార్యక్రమమని అభివర్ణించారు..ఈ పథకం విజయవంతం కావడంలో ప్రతి ఒక్కరి సహకారం ముఖ్యమని, ప్రభుత్వం తరపున అన్ని విధాలు గా సహాయపడతామని హామీ ఇచ్చారు. భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ



అసలు లక్ష్యం అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, తొర్రూరు ఆర్డిఓ, ఇరిగేషన ఏ ఈ ఎంపీడీఓ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్, మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, ధరావత్ సురేష్ నాయిక్, సంచు సంతోష్, సీనియర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రంగు మురళి, డైరెక్టర్లు మన్మోహన్ రెడ్డి, పూర్ణ చందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాసాల ప్రభాకర్, పాల్గొన్నారు.

### కరీంనగర్ స్మార్ట్ 'సిటీ'గా కనిపిస్తుందా..!?

# గుండె మీద చేయి వేసుకుని చెప్పండి..?

**అధికారుల నిర్లక్ష్యంతో స్మార్ట్ సిటీ పథకం పూర్తిగా అక్రమాలపరమైంది...**

**స్మార్ట్ సిటీ పనుల పురోగతిపై ఎప్పుడైనా కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారా..?**

**మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించిన కార్పొరేటర్ వంగల శ్రీదేవి పవన్...**



**తొలి సమయం కరీంనగర్, డిసెంబర్, 21**

కేంద్ర ప్రభుత్వం మంచి ఆలోచనతో కరీంనగర్ ను స్మార్ట్ సిటీగా ఎంపిక చేస్తే... పనులన్నీ ఎక్కడికక్కడ ఆగిపోయాయి.. అసలు కరీంనగర్ స్మార్ట్ సిటీగా కన్పిస్తోందా? గుండె మీద చేయి వేసుకుని చెప్పండని కార్పొరేటర్ వంగల శ్రీదేవి పవన్ శనివారం జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించారు.. సమావేశంలో కార్పొరేటర్ శ్రీదేవి అనేక అంశాలను లేవనెత్తి మాట్లాడారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల స్మార్ట్ సిటీ పథకం పూర్తిగా అక్రమాల పరమైందని, స్మార్ట్ సిటీ పనులన్నీ ఎక్కడిక్కడ ఆగిపోయాయన్నారు. కరీంనగర్లో జరుగుతున్న అభివృద్ధి పనుల నిధులు ఒకరేమో సీడీఎఫ్ నిధులంటారు. ఇంకొకరేమో స్మార్ట్ సిటీ ఫండ్స్ అంటారని,అసలు స్మార్ట్ సిటీ స్కీం కింద ఎన్ని నిధులు కేటాయించారు? ఏయే పనులకు ఎంతెంత ఖర్చు చేశారు? వాటి పురోగతి ఏమిటి? తమకు పూర్తి సమాచారం ఇవ్వాలన్నారు. స్మార్ట్ సిటీ పనుల్లో అక్రమాలు జరిగినట్లు అనేక వార్తలొచ్చాయని, బాధ్యులపై ఏం చర్యలు తీసుకున్నారన్నారు. అలాగే సీడీఎఫ్ నిధులు ఎన్ని మంజూరయ్యాయి? వాటిని ఏయే పనులకు వినియోగించారు? ఎంత ఖర్చు చేశారు?.. పూర్తి వివరాలు ఇవ్వాలన్నారు. ముఖ్యంగా స్మార్ట్ సిటీ పనుల పురోగతిపై ఎన్నడైనా కరీంనగర్ కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారా అని ప్రశ్నించారు. ఇకనైన కార్పొరేటర్లకు బ్యాచ్ ల వారీగా స్మార్ట్ సిటీ, సీడీఎఫ్ నిధులు, పనుల పురోగతిపై ప్రత్యేక అవగాహన శిబిరం నిర్వహించాలని ఆమె కోరారు.

# పదవున్నా, లేకున్నా, ప్రజలతో ఉంటా..ప్రజల్లో ఉంటా

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి...



**తొలి సమయం వరంగల్ డిసెంబర్ 21:**

పదవనేది శాశ్వతం కాదని పదవున్నా..లేకున్నా..ప్రజలతో ఉంటా..ప్రజల్లోనే ఉంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు అన్నారు.శనివారం పరకాల పట్టణంలోని ఆర్.ఆర్.గార్డెన్స్ పోచంపల్లి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టుమిషన్ ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి గారితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పరకాల మరియు దామెర మండలాలకు చెందిన 650 మంది మహిళలకు కుట్టు మిషన్లు అందచేసారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి గారు మాట్లాడుతూ.. పదవున్నా లేకున్నా ప్రజల్లోనే ఉంటానని అన్నారు.సంవత్సర కాలంగా నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడింది.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన పనులకే శిలాఫలకాలు పెట్టె పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు.సంగెం,గీసుగొండ శివారులో కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ ఏర్పాటుకు భూసేకరణకు రైతుల సహకారం ఎంతో ఉందని,వారి సహకారంతోనే 1350 ఎకరాల భూమి సేకరణ చేయడం జరిగిందన్నారు.భూమి కోల్పోయిన రైతులకు మంచి ధర కల్పించడమే కాకుండా ఎకరాకు 100 గజాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు.వస్త్ర పరిశ్రమలో ఏర్పాటవుతున్న కంపెనీలలో శిక్షణ పొందిన మీ అందరికి ఉపాధి కల్పిస్తామని అన్నారు.అందుకోసమే నియోజకవర్గంలో ఉచితంగా కుట్టుమిషన్ లో శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు.అందుకు సహకరించిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు.మీకిచ్చిన కుట్టు మిషన్లతో మీ కుటుంబానికి ఆర్థికంగా ఆసరాగ ఉండేలా పనిచేసుకోవాలని మహిళలకు సూచించారు.త్వరలోనే మిగిలిన గ్రామాల మహిళలలకు కుట్టు మిషన్లు అందచేస్తామన్నారు.అదేవిధంగా ఆత్మకూరు,గీసుగొండ,సంగెం మండలాలలో కూడా ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటుచేస్తామని తెలిపారు.మహిళలు అన్ని రంగాల్లో మరింతగా రాణించాలని అన్నారు.మీ అందరి దీవెనలతో గత పది సంవత్సరాలు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామని గుర్తుచేశారు.గత సంవత్సరం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి మోసపోయామని ప్రజలు భావిస్తున్నారు.అధికారంలోకి రావడానికి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఈ ప్రభుత్వం విఫలమైందన్నారు.ప్రజాపాలన పక్కన పెట్టి రేవంత్ రెడ్డి కక్ష సాధింపుచర్యలకు పాల్పడుతున్నారని,ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టిస్తున్నారన్నారు.మీ అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని,ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరేచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని,ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు.సంవత్సర కాలం కాంగ్రెస్ పాలన వాళ్ళ మల్లి 5 ఏండ్లు వెనక్కి వెళ్లిందన్నారు.ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ.. ఇంత గొప్పగా కార్యక్రమ ఏర్పాటుకు కృషి కమిటీ సభ్యులకు అభినందిస్తున్న.జనగామలో ఏర్పాటుచేయాల్సిన కుట్టుమిషణ్ శిక్షణ కేంద్రాలను చల్లా ధర్మారెడ్డి గారి కోరిక మేరకు పరకాల నియోజకవర్గంలో ఏర్పాటుచేయడం జరిగింది. ఎవరైతే కుట్టుమిషన్ శిక్షణ పొంది సర్టిఫికెట్ పొందుతారో వారికే కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.మీకిచ్చిన మిషన్లపై పనిచేస్తూ ఆర్థికంగా పురోగతి సాధించి మీ కుటుంబానికి ఆసరాగా ఉండాలని ఆకాంక్షించారు.కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ ఏర్పాటుకోసం భూసేకరణలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు ఎంతో కృషిచేసారు.ప్రపంచ దేశాల్లోని గొప్ప పేరుగాంచిన పరిశ్రమల ఏర్పాటుకు కేసీఆర్,కేటీఆర్ శ్రమ ఎంతో ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.ఆరు నెలలుగా కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టి జైల్లో వేయాలని రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారన్నారు.మీ కేసులకు,కుట్రలకు భయపడే వాళ్ళం కాదన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల, నడికూడ,పరకాల పట్టణ, దామెర మండలాల ప్రజాప్రతినిధులు,మాజీ ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



### రేపు జిల్లాలో ఖమ్మం ఎంపీ రామ

# రఘురాం రెడ్డి పర్యటన

**తొలి సమయం ఖమ్మం బ్యూరో డిసెంబర్ 21:**



ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. తొలుత జిల్లాలో వివిధ ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆ తర్వాత.. సాయంత్రం 4గంటల నుంచి నగరంలోని గట్టయ్య సెంటర్లో గల క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులను, ప్రజలను కలుసుకుంటారు. ఈ మేరకు శనివారం రాత్రి ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి ఓ ప్రకటన వెలువడింది.

### విలీన గ్రామాలే అభివృద్ధికి

# నోచుకోలేదు..

**కొత్తగా 6 గ్రామాలను కార్పొరేషన్లో కలపడం ఎందుకు..?**

**ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాము..**

**బిజెపి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్**

**తొలి సమయం కరీంనగర్, డిసెంబర్, 21**



కరీంనగర్ నగరపాలక సంస్థలో గతంలో విలీనం చేసుకున్న 8 గ్రామాలు నేటికీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, ఆయా గ్రామాల ప్రజలకు కనీసం తాగునీటి సదుపాయం కూడా కల్పించలేని దుస్థితిలో మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నప్పుడు, కొత్తగా ఆరు గ్రామాలను కార్పొరేషన్ లో విలీనం చేయడం అన్యాయమని, బిజెపి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా 6 విలీన గ్రామాలను కరీంనగర్ కార్పొరేషన్ లో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటన చేసిన దరిమిల దానిని వ్యతిరేకిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ తీర్మానం పెట్టాలని డిమాండ్ చేశారు. గతంలో కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాలు నేటికీ పూర్తిస్థాయిలో అభివృద్ధికి నోచుకోవడం లేదని, విలీన గ్రామాలలో కనీస అవసరాలైన స్ట్రీట్ లైట్స్, మురికి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణం జరగలేదన్నారు. గతంలో కార్పొరేషన్ లో విలీనమై డివిజన్లలో అంతర్భాగంగా మారిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయించి, ఆ ప్రాంతాలు అభివృద్ధి చేసిన తర్వాతే కొత్తగా గ్రామాల విలీనం చేయాలన్నారు.

### ఖమ్మం పట్టణంలోని 48వ డివిజన్లో గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు



**తొలి సమయం ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 21:**

ఖమ్మం పట్టణంలోని 48వ డివిజన్లో ఏంబి గార్డెన్లో గ్రేస్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకుడు బిషప్యం జాకొబ్ ఆధ్వర్యంలో సుమారు 500 మంది నగరంలో పేద పాస్టర్లకు ఒక్కొక్కరికి 3000 వేల రూపాయలు, నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. అనంతరం క్రైస్తవ సోదరి సోదరీమణులతో అడ్వాన్స్ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి క్రిస్మస్ కుటుంబ సభ్యులకు సంబరాలు నిర్వహించిన జిల్లా కలెక్టర్. ఈ కార్యక్రమంలో మేయర్ నీరజ, డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ, రామారావు, గ్రేస్ సర్వీస్ సొసైటీ సభ్యులు ఎన్ఎస్టి పాల్, పాస్టర్స్ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇకముందు బెనిఫిట్ షోలు రద్దు

**టిక్కెట్ల పెంపు ప్రతిపాదనలు ఉపసంహరణ**

**ఆ కుటుంబానికి 25 ఆర్థిక సాయం ప్రకటించిన ప్రభుత్వం**

**హైదరాబాద్,డిసెంబర్21:** సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.25 లక్షలు అందించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ఇకపై సినిమా విడుదలకు ముందు రోజు ఎలాంటి బెనిఫిట్ షోలు ఉండవని స్పష్టం చేశారు. అలాంటివాటికి అనుమతులు ఇవ్వబోమని అన్నారు. టికెట్ల రేట్ల పెంపునకూ అనుమతివ్వబోమని పేర్కొన్నారు. తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి కుటుంబానికి పరిహారం ఇస్తామన్న హామీని అల్లు అర్జున్ నిలబెట్టుకోలేదన్నారు. శ్రీతేజ్ వైద్య చికిత్స కోసం అయ్యే ఖర్చును ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై విపక్ష ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ ప్రస్తావించగా సిఎం రేవంత్ తీవ్రంగా స్పందించారు.

### ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా

# మాజీ ఎంపీ కవిత సంఘీభావం




**తొలి సమయం, నెహ్రూ సెంటర్ డిసెంబర్ 21**
సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల మద్దతుగా మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి మాలోత్ కవిత సంఘీభవం తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో 33 జిల్లాలలో సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు అన్నారు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చినటువంటి మాట ప్రకారం రెగ్యులేషన్ చేస్తారని చెప్పారు, రాజకీయాలకు పోకుండా 19000 వేల మంది సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపండి అన్నారు.ఈ సమగ్ర శిక్షలో 70% మంది మహిళలు ఉన్నారు అన్నారు గత ప్రభుత్వంలో రకరకాల కారణాలవల్ల రిజర్వేషన్ కాకుండా ఎలక్షన్ కోడ్ అడ్డు రావడం వలన టిఆర్ఎస్ ప్రభుత్వం వీరి సమస్యను తీర్చలేక పోయింది అన్నారు గతంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెలు చేస్తున్న కాలంలో వారి శిబిరాన్ని సందర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నెల రోజుల్లో రెగ్యులర్ చేస్తారని చెప్పారు కదా ఇప్పటికీ మీ ప్రభుత్వం వచ్చి సంవత్సరం పూర్తయినప్పటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నది అన్నారు 16 రోజులుగా ఆడబిడ్డలంతా నడిరోడ్డు మీద టెంట్లు వేసుకొని బాధతో సమ్మె చేస్తున్నారు అన్నారు వ ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు ముత్యం వెంకన్న, పాషా,సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న కేజీబీల ఎస్ ఓ లు గుడెల్లి నవీన్ కుమార్ సమగ్ర శిక్ష ఉద్యోగులు అన్ని విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు

### సీఎం కప్ 2004 కరాటే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయిన

# మహర్షి స్కూల్ విద్యార్థిని భూక్యా సౌమ్య



**తొలి సమయం మహబూబాబాద్ డిసెంబర్ 21**
రాష్ట్రస్థాయి చీఫ్ మినిస్టర్ కప్ 2024 మహర్షి స్కూల్ విద్యార్థిని భూక్య సౌమ్య భార్గవి ఎంపిక అయ్యారు.డివైఎఫ్ఓ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని ఎన్ టీ ఆర్ స్టేడియంలో జిల్లా ఎస్పీ అద్వైత్ కుమార్ సింగ్ నేతృత్వంలో చీఫ్ మినిస్టర్ కప్ 2004 కరాటే జిల్లా స్థాయి పోటీలను తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది, ఈ పోటీలో మహర్షి విద్యాలయ సిబిఎస్సి హై స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న బాలు తండా హరిదాస్ తండా రాజోలు కురవి మండలానికి చెందిన భూక్య సౌమ్య భార్గవి సీఎం కప్పు కరాటే జిల్లా స్థాయిలో అందరి 54 కిలోల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్స్ సాధించింది.. తరువాత జరగబోయే ఈ కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విజయానికి మరియు రాష్ట్రస్థాయి ఎంపికకు విశేషంగా కృషి చేసిన మహర్షి విద్యాలయ కరాటే కోచ్ మరియు కరాటే అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా సెక్రెటరీ ఎండి అమీర్ పాషా మహర్షి విద్యాలయ కరస్పాండెంట్ ఎం సుధాకర్ రెడ్డి మరియు స్కూల్ ప్రిన్సిపాల్ కళ్యాణ్ కు ఎంపికైన అమ్మాయి తల్లిదండ్రులు ప్రపంచ శాంతి అవార్డు గ్రహీత భూక్య బాలునాయక్ స్వర్ణలతలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, అదేవిధంగా స్కూల్ యాజమాన్యం భూక్య సౌమ్య భార్గవికి చదువుతోపాటు క్రీడల్లో కూడా విశేషంగా రాణిస్తున్నందుకు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు భవిష్యత్తులో ఇంకో ఎన్నో మోడల్స్ సాధించి తల్లిదండ్రులకు గురువులకు మరియు దేశానికి మంచి పేరు తీసుకురావాలని మరి ఆమె ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు

# కేంద్రమంత్రి అమిత్‌షాని మంత్రి పదవి నుండి బర్తరప్ చేయాలి

### కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్



**తొలి సమయం మహబూబాబాద్ జిల్లా డిసెంబర్21:**
జిల్లా కేంద్రంలో కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను కించపరుస్తూ మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని భారీ నిరసన ర్యాలీమద్దతు తెలియజేసిన దళిత,గిరిజన,ప్రజా,విద్యార్థి సంఘాలుఅంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా ను బర్త్ రఫ్ చేయాలని, అదే విధంగా అతని పై ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలని,మతోన్మాదుల నుండి దేశాన్ని రక్షించుకోవాలనిసామాజిక దళిత, గిరిజన,ప్రజా,విద్యార్థి సంఘాల నేతల ఆధ్వర్యంలో కిసాన్ పరివార్ సభ్యుడు ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షుడు)గుగులోతు శివవర్మ నాయక్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ ముఖ్య అతిథిగా హాజరై మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బస్ స్టాండ్ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. రాజ్యాంగ నిర్మా త అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అవమానకరవ్యాఖ్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని,శనివారం అంబేద్కర్ విగ్రహం వద్ద సామాజిక ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ చిత్ర పటాలు చేబూని భారీ నిరసన చేపట్టారు,అమిత్ షా ఖబడ్దార్ , అంబేద్కర్ జిందాబాద్, రాజ్యాంగం వర్ధిల్లాలి, అంటూ నినాదాలతో మానుకోట పట్టణంలో మార్మోగించారు.. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు..... సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ లో ముఖ్య అతిథిగా హాజరైన కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ మాట్లాడుతూ.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరితమైన మరియు తిరస్కార స్వరంతో, అమిత్ షా మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందన్నారు, భారతదేశ లౌకిక ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శిం చారు. ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, మరియు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు.. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు..దళిత,గిరిజన,ప్రజా సంఘాల,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నేతలు మహమ్మద్ ఫరీద్, సీనియర్ జర్నలిస్టు అమిత్ షా మరియు బిజెపి పార్టీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువయిందన్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్/బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం , సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు మరియు ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు.. మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచి ఉందని అమిత్ షా విద్వేషాలకు కారకుడని విమర్శించారు. తక్షణమే అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని చేసే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్ సభ్యులు విష్ణు నాయక్, గోర్ సేన బిచ్చు నాయక్,హరి నాయక్,ఎల్ హెచ్పిఎస్ జిల్లా నేతలు శ్రీను నాయక్,ఏల్ ఎస్ ఓ జిల్లా నాయకులు గుగులోతు వెంకటేష్ నాయక్,బానోతు జవహర్లాల్ నాయక్, కిసాన్ పరివార్ టీమ్ సభ్యులు ఎడలి వెంకన్న, గణేష్, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి,రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు

### తహసిల్దార్ కార్యాలయం ఎదుట పెట్రోల్ పోసుకొని వికలాంగుడు

# ఆత్మహత్యాయత్నం

- -కోర్ట్ ఆర్డర్ ను ధిక్కరించిన తాసిల్దార్ శివాని పై చర్య తీసుకోవాలి
- -మోకాసర్టిఫికెట్ ఇవ్వకుండా,పాస్ బుక్ ను ఆపకుండా రెవెన్యూ సిబ్బంది జాప్యం
- -నాకు ప్రభుత్వం,అధికారులు న్యాయం చేయకుంటే చావే శరణ్యం
- -కుమ్మరికుంట్ల బాధితుడు ఐనాల ఓంశంకర్



**తొలి సమయం దంతాలపల్లి డిసెంబర్21**
మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన ఐనాల ఓం శంకర్ అనే వికలాంగుడు శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు,తన2 ఏకరముల భూమిని భూమిని బదిలీ అయిన తాసిల్దార్ శివాని డబ్బులకు ఆశపడి లంచం తీసుకొని కోర్టు వివాదంలో ఉన్న భూమిని,వేరే వ్యక్తుల పేరుపై పట్టా చేయడంపై దిక్కుతోచని అవికలాంగుడు వీల్ చైర్ పై తాసిల్దార్ కార్యాలయం ఎదుట కు వచ్చి: తాసిల్దార్ చంద్ర రాజేశ్వర్ ఎదుట బోరున విలపించాడు నా రెండు కాళ్లు పనిచేయక దిక్కుతో ఉన్న నాకు ఇలాంటి అన్యాయం చేసిన తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది మరియు పాత తహసిల్దార్ శివానిలపై కఠిన చర్యలు తీసుకోవాలని అక్రమ పట్టా చేసినా పట్టాను ఆపాలని మొరపెట్టుకున్నాడు, ఆ క్రమంలోనే ఆవేశానికి లోనై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు అక్కడ ఉన్నటువంటి వ్యక్తులు పోలీసులు ఆపడంతో ఆగి తన ఆవేదనను ప్రజలకు తెలియజేస్తూ పూర్ణ విలపించాడు నాలాంటి పరిస్థితి మరి ఎవరికి రా వద్దని నాకు చావే శరణ్యం అని బాధితుడు వాపోయాడు నా భూమి పైకి అక్రమంగా వస్తు నన్ను కొట్టడానికి చంపడానికి కర్రలను తీసుకొని వస్తున్నారని పలుమార్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు కూడా పట్టించుకోవడంలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశాడు నా భూమిని నాగమల్లి తిరిగి వచ్చేవరకు ఆ భూమిని వారు సేద్యం చేయకుండా ఆపి ఆ పట్టణం కూడా వెంటనే రద్దు చేయాలని సంబంధిత ఆ పట్టా చేసిన అధికారులు తాసిల్దార్ రెవెన్యూ సిబ్బంది సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు తాసిల్దార్ చంద్ర రాజేశ్వరరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

### సమగ్ర శిక్షా ఉద్యోగుల క్రమబద్ధీకరణ అమలు కై


# నిరవధిక సమ్మె నిరసన ర్యాలీ




**తొలి సమయం ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 21 :**
ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలంటూ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల ఆధ్వర్యంలో నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రం నుండి జడ్పీ సెంటర్ వరకు భారీ ర్యాలీనీ నిర్వహించారు . అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించి సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగసంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝూన్సీ సౌజన్య మాట్లాడుతూ టీ తాగే లోపు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు . ఒక్క సంతకంతో వారి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేస్తామని ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని టీ కప్పులు చేతుల పట్టుకొని నినాదాలు చేశారు . సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మె చేపట్టిన నుండి ఈరోజు వరకు ఇద్దరు ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి నిమ్మకు నీలెత్తినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు . తక్షణమే సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు . ఈ నిరసన ర్యాలీ లో లో పాల్గొన్న టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ , కిషన్ నాయక్ పూర్తి మద్దతు తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వీరాస్వామి, అడిషనల్ జనరల్ సెక్రటరీ అనిల్, ఉపాధ్యక్షులు సాంబశివరావు, ఇస్మాయిల్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ నిర్మల, జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయ లక్ష్మి, కోశాధికారి రాణి, కార్యదర్శులు కృష్ణ ప్రసాద్ , సురేష్ , భగవాన్ పాల్గొన్నారు.

# నినాదంగానే మిగిలిపోతున్న అభివృద్ధి !





**హైద్రాబాద్ :** విపక్షంలో ఉన్నప్పుడు కనిపించిన అనేకానేకసమస్యలను... అధికారంలో ఉన్నప్పుడు విస్మరిస్తున్నారు. ప్రజలు, రైతులు, నిరుద్యోగులు తదితర సమస్యలు అధికారంలోకి వచ్చాక వారికి కనిపించడం లేదు. ఇందుకు మోడీ కూడా మినహాయింపు కాదు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉంటూ అనేక రకాలుగా యూపిఎ ప్రభుత్వాన్ని విమర్శించి, మన్మోమన్ సింగ్‌ను మౌనసింగ్‌గా అభివర్ణించిన మోడీ ఇప్పుడు ప్రధాన సమస్యలను పట్టించుకోవడం లేదు. ఇప్పటికే పదేళ్ల పుణ్యకాలం గడిచిపోయింది. 78వ స్వాతంత్ర్య దినోత్సవం జరుకున్నాం. ఇంకా రైతులు, నిరుద్యోగుల సమస్యలు రెట్టింపు అయ్యాయే తప్ప తగ్గలేదు. మన నాయకులు కూడా నైతికంగా పతనమవుతూ వచ్చారు. అధికారమే పరమావధిగా రాజకీయాలు రాజ్యమేలుతున్నాయి. అధికారం కోసం సమాజాన్ని కులాలు, మతాల పేరిట ముక్కలు చెక్కలు చేశారు. తప్పుడు పనులు చేసే వారు కూడా కులాన్ని రక్షణ కవచంగా వాడుకోవడం మొదలెట్టారు. వజ్రోత్సవాల సందర్భంగా మన పతనాన్ని చూస్తే ఆవేదనే మిగులుతుంది. ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్నా పట్టించుకోవడం లేదు.నివారణకు చర్యలు తీసుకోవడం లేదు. క్షేత్రస్థాయిలో చర్చించడం లేదు. పార్లమెంటులో చర్చించడం లేదు. అఖిలపక్షం ఏర్పాటు చేసి చర్చించడం లేదు. మోడీ పార్లమెంటులో కనిపించరు. ప్రజల్లోకి రారు. ప్రజలు తమస సమ్యలను ఎక్కడ చెప్పుకోవాలో తెలియడం లేదు. ప్రజల్లోకి వెళ్లి సమస్యలను ఆరా తీయడం లేదు. ఇలాగే పాలన కొనసాగిస్తే మరో 20 ఏళ్లయినా భారత్ బలపడదు. అత్యాచార ఘటనలు, పేపర్ లీకేజీలపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. పన్నులు వసూళ్లతో ప్రజలను పీల్చి పిప్పి చేయడం తప్ప మరో ధ్యాస బిజెపి పాలకులకు కనిపించడం లేదు.ఈ దశలో భారతదేశం స్వాతంత్‌్యత్సవాలను పురస్కరించుకుని 78 ఏళ్ళు అవుతున్న సందర్భంగా దేశ విదేశాల్లోనూ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఊరూవాడా మువ్వన్నెల జెండా రెపరెప లాడింది. ప్రజలు తమ దేశభక్తిని మనసారా చాటారు. ఈ స్ఫూర్తిని ఇంకా ముందుకు తీసుకుని పోవాలని ప్రజలు మాత్రమే సంకల్పం ప్రకటించారు. పాలకులు ఇక తమ రాజకీయాలను పక్కన పెట్టి దేశంకోసం శ్రమించాల్సిన సమయమిది. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక, ఆర్థిక న్యాయానికి విలువనిచ్చే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌర గ్రూపులు స్వార్థపర రాజకీయశక్తులతో పోరాడేందుకు సమైక్యంగా కృషి చేయాలి.అప్పుడేపోరాట యోధులు సాధించి పెట్టిన స్వాతంత్ర్య లక్ష్యాలను ముందుకు తీసుకెళ్ళ గలుగుతాం. ఆధునిక కాలంలో ఒక స్వతంత్ర దేశం సాధించిన పురోగతిని అంచనా వేయడానికి 78 ఏళ్ల సుదీర్ఘ కాలం సరిగ్గా సరిపోతుంది. మనం సంబరంగా జరుపుకుంటున్న ఈ ఉత్సవాలను పునఃసమీక్షించు కుని ముందుకు సాగాల్సి ఉంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు పూర్తయినా ఇంకా దారిద్ర్యం పోలేదు. పేదలు పేదలుగా ఉంటున్నారు. గృహవసతి అందని ద్రాక్షగా మారింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో అభివృద్ధిని సాధించాం. ఆర్థికంగా కూడా పురోగమించాం. 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మన దేశ వార్షిక బడ్జెట్ 250 కోట్లు దాటలేదు. ఇందులో దాదాపు 30 కోట్ల ద్రవ్యలోటు ఉంది. ఇప్పుడు దేశ వార్షిక బడ్జెట్ దాదాపు 30 లక్షల కోట్ల వరకు ఉంది. వార్షిక ఆదాయం 170 కోట్ల వరకు మాత్రమే ఉన్నప్పటికీ నాటి పాలకులు ప్రభుత్వరంగ సంస్థలను, సాగునీటి ప్రాజెక్టులను చేపట్టారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వాటిని పూర్తి చేశారు. ఇప్పుడు ప్రభుత్వ ఆదాయం ఇబ్బడిముబ్బడి గా పెరిగినప్పటికీ దశాబ్దాల క్రితం ఏర్పాటైన ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముకుం టున్నాం. ఉపాధి ఉద్యోగ రంగాలను దెబ్బతీస్తున్నాం. దేశం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తోందని చెప్పుకొంటున్న పాలకులే పేదరికం పేరిట ఉచిత పథకాలకు తెర తీస్తున్నారు. మరోవైపు లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలను మాఫీ చేస్తున్నాం. ప్పుడు రాష్ట్రాల్లో గానీ, కేంద్రంలో గానీ అధికారంలో ఉన్నవారెవరూ 1947కి ముందు పుట్టినవాళ్లు కారు. ప్రజా జీవితంలో ఉన్నత ప్రమాణాలు అంటే ఎలా ఉంటాయో చెప్పేవారు కూడా లేరు. ఎవరైనా చెప్పడానికి ప్రయత్నించినా ఎగతాళికి గురవుతున్నారు. అత్యంత దుర్భరమైన దారిద్ర్యం నెలకొన్న, వ్యాధులతో కునారిల్లుతున్న, నిరక్షరాస్యులైన ప్రజలతో నిండిన ఒక దేశంలో ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మించాలని భారతదేశంలో అధికారంలోకి వచ్చిన కొత్త పాలక వర్గాలు భావించాయి. రెండు శతాబ్దాల పాటు సాగిన వలస పాలనతో దేశం మొత్తంగా కుంగుబాటుకు గురైంది. అభివృద్ధి వెనుకపట్టు పట్టింది. స్వాతంత్యానికి ముందు అర్ధ శతాబ్దంలో వ్యవసాయ జనాభా తలసరి ఆదాయం పూర్తిగా క్షీణించింది. 1950లో రాజ్యాంగాన్ని ఆమోదించడం, పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పాటు చేయడం స్వతంత్ర భారతదేశం సాధించిన ముఖ్యమైన విజయం. నయా ఉదారవాద విధానాలకు మారడంతో, మూడు దశాబ్దాల క్రితం వరుసగా వచ్చిన ప్రభుత్వాలు సంపన్నులను మరింత సంపన్నులుగా తయారు చేసే అభివృద్ధి పంథాను పెంచి పోషిస్తూ వచ్చాయి. బూర్జువా సంస్థలకు, వారితో కుమ్మక్కైన – అంతర్జాతీయ ఆర్థిక పెట్టుబడి దారులకు అనుకూలంగా లొంగి వుండేటు వంటి విధానాల రూపకల్పన పెరుగుతూ వచ్చింది. మోడీ ప్రభుత్వం కూడా గత ఎనిమిదేళ్ళ కాలంలో నయా ఉదారవాద విధానాలను దూకుడుగా అమలు చేసింది. దీనివల్ల పరిస్థితులు మరింత అధ్వాన్నంగా మారాయి.ప్రజారోగ్య వ్యవస్థ, ప్రభుత్వ విద్యా వ్యవస్థ ల్లో అభివృద్ధి, విస్తరణకు సంబంధించి వైఫల్యం నెలకొంది. ఇన్నేళ్ల తర్వాత కూడా, ప్రజారోగ్యంపై పెట్టే ఖర్చు జిడిపిలో కేవలం ఒకే ఒక్క శాతంగా వుంది. ప్రపంచంలోనే చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ మనదేనంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నా రూపాయి పతనాన్ని అడ్డుకోలేక పోతున్నాం. ఆర్థిక, సామాజిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం సఫలీకృతం కాలేదంటూ రాజ్యాంగం తుది ముసాయి దాను ఆమోదించిన సమయంలోనే 1949లో రాజ్యాంగనిర్మాయక అసెంబ్లీ లో డాక్టర్ అంబేద్కర్ హెచ్చరించారు. బడా కార్పొరేట్ సొమ్ము రాజకీయ వ్యవస్థను కాలుష్యం చేస్తోంది. రాజ్యాంగం లో పొందు పరచబడిన విలువలు అన్నీ కూడా తీవ్ర దిగ్బంధాన్ని ఎదుర్కొం టున్నాయి. మరింత మెరుగైన జీవితం కావాలన్న ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదు. బతకడమే భారంగా మారేలా విధానాలు ఉన్నాయి. మెరుగైన పాలన కోసం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌర గ్రూపులు సమైక్యంగా వుండేందుకు ప్రయత్నాలు చేయాలి. అప్పుడే స్వాతంత్ర్య ఉద్యమ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్ళగలుగుతాం. దేశాన్ని వేగంగా ముందుకు తీసుకుని వెళ్లగలం. కార్పోరేట్లకు దోచిపెట్టే దేశ సంపదను అడ్డుకోవాల్సిందే. అప్పుడే ప్రజలకు ఈ దేశ ఆస్తులపై హక్కు లభిస్తుంది. అందరికీ ఆహారం, కూడు, గుడ్డా, నివాసం వంటి లక్ష్యాలను చేరుకోవాలి. ఉద్యోగం లేదా ఉపాధి అన్నది హక్కుగా రావాలి. ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న డబ్బును దుబారా చేయకుండా నిరోధించాలి. పాలకులు తమ జేబులోంచి ఇస్తున్నట్లుగా చేస్తున్న పందేరాలకు అడ్డుకట్ట వేయాలి. అభివృద్ధి పనులకే సొమ్మును వినియోగించాలి. అప్పుడే దేశ మనుగడ సాగిస్తుంది.

# నియంతృత్వంపై తిరుగుబాటు !

**హైద్రాబాద్ :** శ్రీలంక తరవాత బంగ్లాదేశ్..ఈ రెండు దేశాలు ప్రపంచానికి ఓ పాఠం చెప్పాయి. నేతల నియంతృత్వ ధోరణలు..ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని తీరును ప్రపంచానికి తెలియచేశాయి. చరిత్ర తిరగేస్తే..నియంతలకు స్థానం లేదని ఎప్పుడూ నిరూపిస్తూనే ఉంది. బంగ్లా ప్రధాని షేక్ హసీనా నియతృత్వ పోకడలు ఆమెనే గద్దె దించాయి. దేశ విముక్తి పోరాటంలో పాల్గొన్న వారికి రిజర్వేషన్ల పేరుతో తన పార్టీ వారికి లబ్ది చేకూర్చే విధంగా చేసిన యత్నాలు బెడిసికొట్టాయి. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను గుర్తించకుండా మొండిగా, నిరంకుశంగా నిర్ణయాలు తీసుకున్నారు. బంగ్లా సుప్రీంకోర్టు రిజర్వేషన్ల కోటాను తగ్గించినా ప్రజల్లో ఆగ్రహం చల్లారలేదు. దీనికితోడు నేతు విలాసాలకు అలవాటు పడుతున్నా రు. ప్రజల సొమ్ముతో జల్సాలు చేస్తున్నారు. ఇది ప్రజల్లో ఆగ్రహానికి కారణం అవుతోంది. అదే బంగ్లాదేశ్‌లో తిరుగు బాటుకు బీజం వేసింది. గత కొన్ని వారాలుగా బంగ్లాదేశ్‌లో వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాలను పొరుగుదేశాలు, స్నేహితులు గమనిస్తున్నారు. బంగ్లాదేశ్ ప్రధానిగా సుదీర్ఘకాలం పనిచేసన షేక్ హసీనా గతంలో సంక్షోభాలను ఎదుర్కొన్నట్లుగానే ఈ సమస్యను కూడా పరిష్కరించగలరా అని అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఎందుకంటే పరిస్థితులు దిగజారుతున్నా పట్టించుకోకుండా ముందుకు వెళ్లారు. అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పలేదు. బతుకుజీవుడా అంటే దేశం విడిచి పెట్టా పారిపోవాల్సి వచ్చింది. గతంలో శ్రీలంక ప్రధాని కూడా ఇలాగే పారిపోయారు. స్వేచ్ఛ, నిష్పక్షపాతమైన, విశ్వసనీ యమైన ఎన్నికల ద్వారా 2009లో షేకహేసీనా అధికారం చేపట్టారు. అయితే ఆ తర్వాత 2014, 2018 మరియు 2024లో ఎన్నికలు వివాదాస్పద మైనప్పటికీ.. అధికారాన్ని చేపట్టారు. తన తండ్రి షేక్ ముజ్బీర్ రహమాన్ ప్రతిష్టను అడ్డం పెట్టుకుని ఆమె రాజ్యమేలారు. అయితే దేశంలో అనూహ్యంగా రాజకీయ పరిణామాలు మారిపోయాయి. 15 ఏళ్ల సుదీర్ఘపాలనను ముగిస్తూ సోమవారం ఆమె ప్రధాని పదవికి రాజీనామా చేశారు. ఉద్యోగాల్లో కోటాను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా ప్రారంభమైన విద్యార్థుల నిరసనలు వేగంగా దేశవ్యాప్త ఆందోళనలుగా మారాయి. స్వదేశంలో విదేశాలలో షేక్ హసీనా సాధించిన ఆర్థికాభి వృద్ధిని కప్పిపుచ్చుతూ, ఆమె నిరంకుశత్వం, అవినీతి, బంధుప్రీతిపై అంసతృప్తిని బహిర్గతం చేశాయి. ఓవైపు దేశంలో ప్రజాస్వామ్య విలువలు, పౌరహక్కులను హరించివేస్తూ, మరోవైపు ఆర్థిక పురోగతి సాధించినంత మాత్రాన ఆ నేత ప్రజాదరణను పొందలేరని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. రిజర్వేషన్ల కోటాను వ్యతిరేకిస్తూ విద్యార్థులు చేపట్టిన శాంతియుత నిరసనలు, వివాదాస్పద రాజకీయ పరిణామాలుగా మారాయి. అయితే ఈ నిరసనలను అణచివేసేందుకు ఆమె సైన్యాన్ని రంగంలోకి దింపారు. దీనిపై ప్రజాగ్రహం పెల్లుబికింది. కర్ఫ్యూ, షూట్ ఎట్ సైట్ ఆదేశాలు, ఇంటర్నెట్‌పై నిషేధం ఉద్యమాలను మరింత ఉధృతం చేశాయి. ప్రదర్శనకారులను 'రజాకార్లు' అని హసీనా పేర్కొనడం ఉద్రిక్తతలను మరింత పెంచింది. ఈ ఉద్యమాలకు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, సామాజిక సంస్థలు సహా సమాజం లోని విభిన్న వర్గాలు మద్దతు ప్ర కటించాయి. తమ డిమాండ్లు నెరవేరేంతవరకు ప్రధానితో చర్చలకు విద్యార్థులు నిరాకరించారు.ప్రజాస్వామ్య విలువలు, పౌరహక్కులను తుంగలో తొక్కి కేవలం ఆర్థికాభివృద్ధికి మాత్రమే ప్రాధాన్యత నిచ్చే నేతలకు షేక్ హసీనా పతనం ఉదాహరణగా నిలిచింది. ఆమె తండ్రి జైలు శిక్ష అనుభవించినప్పటికీ దేశం విడిచి పారిపోలేదు. హసీనా నిష్క్రమణ బంగ్లాదేశ్ రాజకీయాల్లో గణనీయమైన మార్పును సూచిస్తుంది. హసీనా తన పదవికాలంలో లిఖించదగిన ఆర్థికాభివృద్ధి ని సాధించారు. ప్రపంచం లోనే అత్యంత పేదరిక దేశంగా ఉన్న బంగ్లాదేశ్ ..ఆమె హయాంలో ఆ ప్రాంతంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థ గా రూపాంతరం చెందింది. పొరుగునే ఉన్న భారతదేశాన్ని కూడా అధిగమిం చింది. దశాబ్ద కాలంలో దేశ తలసరి ఆదాయం మూడింతలైంది. గడిచిన 20 ఏళ్లలో దేశంలో 25 మిలియన్లకు పైగా ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. హసీనా ప్రభుత్వం దేశీయ నిధులు, రుణాలు అభివృద్ధి నిధుల సాయంతో గంగానదిపై 2.9 బిలియన్ డాలర్ల పద్మ వంతెనవంటి ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టులను చేపట్టారు. అయితే ఈ ఆర్థికాభివృద్ధి గణనీమైన ఖర్చుతో కూడుకుంది. దీంతో 2014, 2018 మరియు 2024లో జరిగిన పార్లమెంటరీ ఎన్నికలు తక్కువ ఓటింగ్, హింస, ప్రతిపక్ష పార్టీల బహిష్కరణల మధ్య జరిగాయి. భయం,అణచివేత వాతావరణాన్ని సృష్టించి, నియంత్రణను కొనసాగించడానికి హసీనా ప్రభుత్వం పూర్తి సైన్యాన్ని వినియోగించింది. 2018లో అమలు చేసిన డిజిటల్ భద్రతా చట్టం విమర్శకుల గొంతుకను అణిచివేసేందుకు, ముఖ్యంగా ఆన్‌లైన్‌లో భావ ప్రకటనా స్వేచ్ఛను అణచివేయడానికి ప్రభుత్వానికి, అధికార పార్టీ కార్యకర్తలకు



శక్తివంతమైన ఆయుధంగా మారింది. పత్రికా స్వేచ్ఛ దెబ్బతినింది. హసీనా తన అధికార స్థానాన్ని సుస్థిరం చేసుకోవడంతో పౌర హక్కులు, క్రమపద్ధతిలో అణచివేసారు. ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న సమయంలోనే ప్రజలమధ్య ఆర్థిక అసమానతలు పెరిగాయి. బ్యాంకు మోసాలు పెరిగాయి. రుణ ఎగవేతదారుల జాబితా పెరిగింది. సిఎల్‌సి పవర్, వెస్టర్న్ మెరైన్ షిప్‌యార్డ్ రెమెక్స్ ఫుట్‌వేర్ వంటి కంపెనీలు దీవాలతీసిన జాబితాలో అగ్రస్థానంలో నిలిచాయి. 965 కోట్ల నుండి 1,649 కోట్ల బంగ్లాదేశ్ టాకాల వరకు మొండి బకాయిలు పెరిగాయి. పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, ప్రబలమైన అవినీతి, మొత్తం ఆర్థిక పురోగతి ఉన్నప్పటికీ ప్రజల్లో అసంతృప్తికి ఆజ్యం పోసింది. నియంతలకు ఇది గుణపాఠం కావాలి. ఒంటెద్దు పోకడలతో తీసుకునే నిర్ణయాలు ఎప్పటికైనా ప్రజల్లో తిరుగుబాటుకు కారణమవుతాయి. ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని కాదని తీసుకునే నిర్ణయాలు నిలబడవనడానికి బంగ్లాదేశం ప్రత్యక్ష ఉదాహరణ.

# నిగ్రహం కోల్పోతున్న నేతలు !

**హైద్రాబాద్ :** విగ్రహాల సంగతి ఎలా ఉన్నా..నేతలకు నిగ్రహం ఉండాలి. మాట్లాడేప్పుడు నిగ్రహంతో మాట్లాడాలి. ఏదిపడితే అది మాట్లాడడం సరికాదు. భాషను పరిమితి మేరకు ఉపయోగించాలి. మరీ ముఖ్యంగా అధికారంలో ఉన్నప్పుడు కొంత నిగ్రహంగా మాట్లాడాలి. ఎన్నికల సమయంలో ప్రచారం కోసం భాషను ఇష్టానుసారం ఉపయోగిస్తున్నారు. వాడరాని పదాలన్నీ వాడేస్తున్నారు. సరే ఎన్నికల ప్రసంగం కాబట్టి వదిలేద్దామని అంతా అనుకుంటారు. కానీ అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా నేతలు తమ మాటల్లో తప్పులు, బూతులు, ఇతరత్రా వాడకూడని పదాలు దొర్లకుండా చూసుకోవాలి. ఎదుటివారి మీద ఎంతగా కోపం ఉన్నా..అందుకు అనుగుణంగానే భాషను ఉపయోగించాలి. ఈ విషయంలో దివంగత వాజ్‌పేయ్ ప్రసంగాలు ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన ఎప్పుడూ పరుషంగా మాట్లాడిన సందర్భాలు లేవు. విమర్శలను కూడా సుతిమెత్తగా చేసేవారు. ఒకవేళ ఎవరైనా తనపై విరుచుకు పడ్డా..ఆయన అంతకు మించిన సంయమనంతో సమాధానం చెప్పేవారు. ఒకవేళ పరుషపదజాలంతో ఎవరైనా దూషిస్తే..మీకు ఇది ఉచితం కాదని సున్నితంగా హెచ్చరిక చేసేవారు. మొన్నటి ఎన్నికల సమయంలో ఎపి సిఎంగా ఉన్న జగన్, ఆయన అనుచరులు కూడా బూతులు మాట్లాడారు. తాము పదవుల్లో ఉన్నామన్న జ్ఞానం లేకుండా మాట్లాడారు. ఇలాంటివి ప్రజలు గుర్తిస్తారు. అలాగే హర్షించరని కూడా గుర్తించాలి. ఇప్పుడు తెలంగాణలో విగ్రహాల గొడవ నడుస్తోంది. గతంలో కూడా ఇలాంటిదే నడిచింది. పాలకులకు విగ్రహాల మీద ఉన్న శ్రద్ధ.. ప్రజల సమస్యలపైన లేదు. తెలంగాణ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటోంది. ఇంకా వాటిని కాంగ్రెస్ గుర్తించనే లేదు. వాటిపైన దృష్టిని కాస్తా ఇప్పుడు విగ్రహాల మీదకు మరల్చారు. ఎదుటి వారితో సై అంటే సై అనేలా మాటల తూటాలు పేలుతున్నారు. తాజాగా తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం వ్యవహారం ఇప్పుడు దుమారానికి కారణమయ్యింది. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలను కున్నామని బిఆర్‌ఎస్ వాదిస్తోంది. కానీ అక్కడ రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలని అధికార కాంగ్రెస్ నిర్ణయించింది. నిజానికి తెలంగాణ కోసం పోరాడిన, అమరులైన వారు ఎందరో ఉన్నారు. వారెవ్వరూ విగ్రహాలు పెట్టించుకునేంత స్థాయికి రాలేదు. ఎందుకంటే నేతలు వారి త్యాగాలను గుర్తించిన సందర్భాలు లేవు. కనీసం ప్రొఫెసర్ జయశంకర్ లాంటి వారిని కూడా గుర్తించలేదు. ఇదే సందర్భంలో ఇప్పుడు రాజీవ్ విగ్రహం పెట్టాల్సిన అవసరం లేదు. అయితే స్వామి భక్తి చాటుకోవాల్సిన అవసరం కాంగ్రెస్‌లో ఎప్పుడూ ఉంటుంది. విగ్రహాలు పెట్టడం లేదా పథకాలకు పేర్లు పెట్టడం ద్వారా కాంగ్రెస్ పెద్దలను ఎప్పుడూ కొలిచే పద్దతి ఒకటి ఉంది. కాంగ్రెస్‌లో ఇలాంటి పనులు చేస్తుండాలి. లేకపోతే అధిష్ఠానం కోపానికి గురికాక తప్పదు. కాంగ్రెస్‌లో నెహ్రూ వారసులను స్మరిస్తూ పోవాలి. రేవంత్ రెడ్డి కూడా ఇలా చేయాల్సిందే. చేయకుండా ఉండలేరు కూడా. అందుకే తెరపైకి రాజీవ్ విగ్రహం వచ్చి చేరింది. గతంలో వైఎస్ కూడా ఇలాగే చేశారు. చంద్రబాబు హయాంలో ఉమ్మడి ఎపిలో రాజధానిగా ఉన్న హైదరాద్ నెక్లెస్ రోడ్డును అందంగా తీర్చి దిద్దారు. పార్కులు కట్టారు. ఇలా ప్రసాద్ ఐ మాక్స్ పక్కన చక్కని సర్కిల్ ఏర్పాటు చేసి, పూలవనంగా తీర్చి దిద్దారు. వైఎస్ సిఎం అయ్యాక అక్కడ ఇందిరాగాంధీ విగ్రహం పెట్టారు. ఇప్పుడు అక్కడ ఆ విగ్రహం ఉంది. విమానాశ్రయానికి రాజీవ్ పేరు పెట్టారు. క్రికెట్ స్టేడియానికి కూడా రాజీవ్ పేరు పెట్టారు. ఇలా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే స్వామిభక్తి చాటుకునేందుకు ఇలాంటి పనులన్నీ చేస్తూ పోవాలి. ఈ క్రమంలోనే ఇప్పుడు రేవంత్ వంతు వచ్చింది. అందుకే సచివాలయం ఎదుట రాజీవ్ విగ్రహం పెట్టాలని తనవంతుగా భక్తిని చాటుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ నిర్ణయాన్ని సహజంగానే బిఆర్‌ఎస్ వ్యతిరేకించింది. తాము మళ్లీ అధికారంలోకి రాగానే విగ్రహాన్ని తొలగిస్తామని, రాజీవ్ పేరు ఉన్న విమానాశ్రయానికి లోకల్ లీడర్ల పేరు పెడతామని కెటిఆర్ ఘాటుగానే హెచ్చరించారు. రాజీవ్‌కు తెలంగాణకు సంబంధమేమిటని ప్రశ్నించారు. ఈ క్రమంలో సిఎం రేవంత్ రాజీవ్ జయంతి సభ వేడుకగా ఘాటు విమర్శలు చేశారు. రాజీవ్ విగ్రహం పెడితే తొలగిస్తామని కొందరు మాట్లాడుతున్నారు, 'చేతనైనే ఆ విగ్రహాన్ని టచ్ చేయండి.. అంతు చూస్తాం' అని సిఎం రేవంత్‌రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. అధికారం పోయినా బిఆర్‌ఎస్ నాయకుల్లో కొందరికి అహంకారం తగ్గడం లేదని కూడా మండిపడ్డారు. పనిలోపనిగా సచివాలయం ఎదుట కెసిఆర్ విగ్రహాన్ని పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉన్న మీరు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదని కూడా బిఆర్‌ఎస్‌ను ప్రశ్నించారు. పదేళ్లలో ఏనాడూ విగ్రహం పెట్టాలన్న ఆలోచన రాని వాళ్లకు ఈరోజు రాజీవ్ విగ్రహాన్ని పెడితే ప్రశ్నించే నైతిక హక్కు లేదని అన్నారు. డిసెంబర్ 9వ తేదీలోపు సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం కూడా పెడతామని సిఎం రేవంత్ ప్రకటించారు. ఈ విగ్రహాన్ని సచివాలయం లోపలే పెడతామని కూడా స్పష్టం చేశారు. రాజీవ్ విగ్రహాన్ని ముట్టుకోకముందే ఏమవుతుందో చూపిస్తాం అంటూ..కొంచెం పరుష పదజాలంతోనే విమర్శలు చేశారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ముట్టుకోకముందే ఏమవుతుందో చూపిస్తామని హెచ్చరించారు. బిఆర్‌ఎస్ నాయకులు విచక్షణ కోల్పోయి అర్థం పర్థం లేని మాటలు మాట్లాడితే తెలంగాణ సమాజం సామాజిక బహిష్కరణ చేస్తుందని హెచ్చరించారు. రాజీవ్‌గాంధీ దేశం కోసం ప్రాణత్యాగం చేశారని కొనియాడారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని మంగళవారం ప్రారంభించాలని ముందుగా నిర్ణయం తీసుకున్నా మని, కానీ, ఇంకా కొన్ని పనులు మిగిలి ఉండటం మూలంగా దానిని వాయిదా వేసుకున్నామని తెలిపారు. రాజీవ్ గాంధీ విగ్రహం అమరవీరుల జ్యోతి పక్కన ఉండటం సముచితం అనికూడా సమర్థించుకున్నారు. అలాగే రాజీవ్ దేశానికి చేసిన సేవల గురించి కూడా ప్రస్తావించారు. చివాలయం ముందు దొంగలకు, తాగుబోతులకు స్థానం లేదని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి విమర్శలు కూడా చేశారు. ఇదే సందర్భంలో పలు విమర్శలు కూడా చేశారు. ఎన్నికల సమయంలో ఇలాంటి భాష వాడితే తప్పులేదు. కానీ ఇప్పుడు ఇలాంటి భాష అవసరం లేదు. అలాగే రాజీవ్ విగ్రహం కూడా అవసరం లేదు. సచివాలయం ముందు ఇంకెవరిదైనా... లేకపోతే ప్రొఫెసర్ జయశంకర్ లాంటి వారి విగ్రహం పెట్టివుంటే హుందాగా ఉండేది. తెలంగాణ ఆకాంక్షలకు అనుగుణంగా ఉండేది. రాజీవ్‌కు ఇప్పుడు కొత్తగా ఇవ్వాల్సిన గౌరవం ఏమీ లేదు. ఆయనకు దక్కాల్సిన గౌరవం దక్కింది. అదే సందర్భంలో సిఎంగా ఉన్న రేవంత్ రెడ్డి నిగ్రహంతో ఉండాలి. పరుషంగా మాట్లాడడం వల్ల సిఎం హుందాతనాన్ని కోల్పోతారు. ఇదికూడా గమనించాల్సి ఉంది.

# పాలకుల తీరుపై చైతన్యం కావాలి !

**హైద్రాబాద్ :**ఒక్కసారి అధికారం చేపడితే మరోమారు దానిని కాపాడుకుని ఓట్లు పొందదమెలా అన్న సూత్రం..అన్నీ రాజకీయ పార్టీలు అవలంబిస్తున్నాయి. ఇందుకు బిజెపి భిన్నంగా ఏమీ లేదు. ప్రాంతీయ పార్టీల తీరులోనే బిజెపి కూడా ఆలోచిస్తోంది. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి మరోమారు కేంద్రంలో పగ్గాలు దక్కించుకోవాలన్న లక్ష్యంతో అడుగులు వేస్తోంది. ఎన్‌డిఎలో కొత్త మిత్రులను చేర్చుకోవాలని ఉబలాట పడుతోంది. అలాగే పదేళ్లు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ ఇండియా కూటమితో గద్దెనెక్కాలని చూస్తోంది సిద్ధాంతపరమైన విభేదాలు ఉన్నా ..కలసివచ్చే ప్రాంతీయ పార్టీలను కలుపుకుని ముందుకు సాగుతోంది. కూటమిలోని ప్రాంతీయ పార్టీల డిమాండ్లకు తలొగ్గి పనిచేస్తోంది. ఇకపోతే గత ఐదేళ్లుగా ఎపిలో చేతికి ఎముకే లేదన్న చందంగా ఖజానాను ఊడ్చిపెట్టిన జగన్ ఇప్పుడు మరోమారు అధికారం కోసం ఎత్తులు పైఎత్తులు వేస్తున్నారు. నిజానికి రాష్ట్రం అభివృద్ధి జరిగివుంటే ప్రజలు అడక్కుండానే ఓట్లేస్తారు. కేవలం డబ్బులు పంచడమే పాలన అన్న చందంగా జగన్ పాలన సాగింది. దీంతో ఎపి కూడా అప్పులకుప్పగా మారింది. తెలంగాణలె నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ ఊదరగొట్టి ప్రజలను వంచించిన కెసిఆర్‌ను, ఆయన పార్టీని ప్రజలు మొన్నటి ఎన్నికల్లో దించేసారు. ఇప్పుడు ఎంపి ఎన్నికల్లో నాలుగైదు సీట్లు సంపాదిస్తే తప్ప ప్రజలు ఆదరించరు. నాయకులు కలిసి ఉండరు. అందుకే కెసిఆర్ ఊతకర్ర పట్టుకుని అడుగులు వేస్తున్నారు. రాజకీయ నాయకుల సరికొత్త రాజకీయాల కారణంగా ప్రజల సమస్యలు పక్కకు పోతున్నాయి. రాజకీయనేతలు..వారి సమస్యలు ప్రధాన ఎజెండాగా మారుతున్నాయి. రాజకీయాల్లో కక్షసాధింపు వ్యవహారాలు మిన్నంటాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి అయినా.. ప్రాంతీయ పార్టీల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో అయినా కక్షసాధింపు రాజకీయాలు సాగుతున్నాయి. తమ ఆలోచనలకు అనుగుణంగా సాగడం..ప్రజల గురించి పట్టించుకోక పోవడం.. ప్రశ్నించిన వారిని కేసులు పెట్టి వేధించడం పరిపాటిగా మారింది. ఎపిలో అయితే దాడులు, కేసులు, హత్యలు నిత్యకృత్యంగా మారాయి. తాజాగా వివేకానంద కేసులతో అప్రూవర్‌గా ఉన్న దస్తగిరి తండ్రిపై దాడి జరిగింది. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. నేతల్లో నిజాయితీ లోపించిందన్నది నూటికినూరుపాళ్లు నిజం. నిజానికి అవినీతి కావచ్చు, అక్రమాలు కావచ్చు... అందరినీ ఒకే గాటన కట్టే పాలన రావాలి. రాజకీయ లబ్ది కోసం చేసే ప్రయత్నాలను ప్రజలు ఎప్పుడూ హర్షించరని గుర్తించాలి. బెయిల్‌పై ఉన్న జగన్ సిఎం గద్దెనెక్కినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలి. ఇలా అనేకానేక కేసులను పక్కన పెట్టారు. బ్యాంకులను దోచుకున్న వారు ఎందరో దర్జాగా తిరుగుతున్నారు. అందుకే తమైదన రీతిలో పాలనలో రాటుదేలిన పాలకులు ప్రజా ఉద్యమాలకు పెద్దగా జంకడం లేదు. వాటిని కఠినంగా అణచివేసే విధానాలు బాగా వంటబట్టించుకున్నారు. తమ విధానాలతో కార్పోరేట్ సంస్థలకు లబ్ది చేకూర్చే లక్ష్యంతో పాలనా వ్యవహారాలను నడుపుతున్నారు. రాష్ట్రాల్లో కాంట్రాక్టర్లకు కొమ్ము కాస్తున్నారు. వారికి పనులు అప్పగిం చడం..అందులో లాభాలు పొందడం అలవాటు చేసుకున్నారు. కాళేశ్వరం అవినీతిలో ఇదే జరిగింది. కార్పోరేట్ సంస్థలు విదులుస్తున్న డబ్బులతో అధికారంలోకి రావడ.. వారి కోసం ప్రభుత్వ పరంగా చేయాల్సని పనులు చక్కబెట్టడం రివాజు గా మారింది. ప్రాంతీయ పార్టీలైనా, దేశభక్తిని నరనరాన జీర్ణించుకున్నానని బీరాలు పలికే బిజెపి అయినా.. కార్పోరేట్లకు దాసోహం అంటోంది. ఎన్నికలకు ముందు ప్రజలను మచ్చిక చేసుకోవడం.. డబ్బులు పంచడం...అధికారంలోకి వచ్చాక ప్రజలను నట్టేట ముంచే పనులు చేయడం దేశంలో అలవాటుగా మారింది. దీనికి ఘనమైన ప్రజాస్వామ్య ముసుగు వేస్తున్నారు. అమరావతి రాజధానిని కొనసాగించాలని రైతులు ఉద్యమిస్తున్నా సిఎం జగన్ పట్టించుకోవడం లేదు. ఉద్యోగాలు భర్తీ చేయండనో లేదా ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చాలని తెలంగాణలో చేస్తున్న ఆందోళనలను గులాబీ బాస్ కెసిఆర్ ఖాతరు చేయలేదు. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో అయినా ఏ ప్రభుత్వం ఉన్నా.. ప్రజాందోళనలను పట్టించుకోక పోవడం అన్నది ఓ విధానంగా మారింది. తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్న చందంగా..తమకు అనుకూల మైన విధానాలను అవలంబిస్తూ ప్రజా సంక్షేమం అన్న ముసుగు కప్పి అధికారం చెలాయిస్తున్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101